క్లుప్తంగా

చిన్నారి అప్పగింత



తప్పిపోయిన బాలుడిని అప్పగిస్తున్న ఎస్‌ఐ శివాంజల్

మంత్రాలయం : రాఘవేంద్రస్వామి దర్శ నార్థం వచ్చిన ఓ చిన్నారి తప్పిపోగా క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చడం జరిగింది. కర్ణా టకలోని యాదగిరి పట్టణానికి చెందిన అన్న పూర్ణ తన రెండున్నర ఏళ్ల చిన్నారి శరణ్యతో కలిసి వచ్చారు. దర్శనానికి వెళ్లిన సమయంలో తప్పిపోయిన బాలిక శ్రీమఠం ప్రధాన ముఖద్వారం వద్ద ఏడుస్తూ కనిపించింది. సదరు బాలికను పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి.. విచారణ చేపట్టి ఆమెను తల్లి అన్నపూర్ణకు అప్పగించినట్లు ఎస్‌ఐ శివాంజల్ తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి



ఆటో డ్రైవర్లతో సమావేశమైన సీఐ రామాంజులు

మంత్రాలయం రూరల్ : వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ రామాంజులు సూచించారు. ఆదివారం స్థానిక ఆటో, ట్యాక్సీ డ్రైవర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాఘ వేంద్రస్వామి దర్శనార్థం భక్తుల రద్దీ రోజు రోజుకు పెరిగిపోతోందన్నారు. భక్తులకు ఆటంకం కల్గకుండా ప్రతి వాహన చోదకుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. పార్కింగ్‌కు కేటాయించిన స్థలాల్లోనే వాహ నాలు నిలపాలని సూచించారు. స్థానిక ఆటో డ్రైవర్లు భక్తుల వాహనాలకు ఇబ్బందులు తలె త్తకుండా సహకరించాలన్నారు.

పాఠశాల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

గోనెగండ్ల : మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్మాణాల్లో ఉన్న పాఠశాలలను వెంటనే పూర్తి చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు సాయి ఉదయ్, మండల కార్యదర్శులు రియాజ్, పవన్ తేజలు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కులుమాల, చిన్నమరివీడు గ్రామాల్లోని నిర్మాణాల్లో ఉన్న పాఠశాల భవ నాలను ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నాడు–నేడు కింద పాఠశాలలకు నూతన భవనాలను నిర్మించగా.. కొన్ని గ్రామాల్లోని పాఠశాలలు నిర్మాణంలో ఆగిపోవడం జరిగిందన్నారు. అ యితే కూటమి ప్రభుత్వం మనబడి–మన భవి ష్యత్తు పేరుతో పాఠశాల రూపు రేఖలు మారు స్తున్నామని చెప్పి నేటి వరకు నిర్మాణాలను పూర్తి చేయలేదని విమర్శించారు. కార్యక్రమం లో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినయ్, ఓంకార్, శీను, అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్లుకుంటలో సమస్యలు పరిష్కరించండి



వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వై.ప్రదీప్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ షబ్బీర్ బాషా, ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డి జాఫర్‌పటేల్ కోరారు. ఆది వారం గ్రామానికి విచ్చేసిన వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వై.ప్రదీప్‌రెడ్డిని కలిసి విన తిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆట స్థలం లేకపోవడంతో వారు ఆటపాటలకు దూరమవుతున్నారన్నారు. ఉర్దూ పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో సమీపంలోనే ఎల్‌ఎ ల్‌సీ కాలువ ఉండడంతో విద్యార్థులు, తల్లిదం డ్రులు భయాందోళన చెందుతున్నారన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి షేక్షావలి, నాయకులు హజరత్‌బాషా, గౌస్ బాషా, ఉసేన్ బాషా, ఏఐవైఎఫ్ మండల అధ్య క్షుడు షేక్ మహమ్మద్ హుసేన్, నాయకులు అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి



పత్తిని చూపుతున్న నాయకులు , రైతులు

కోసిగి: ఇటీవల అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సం ఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కోసిగిలో పత్తి పం టలను ఆయన పరిశీలించారు. వర్షాలకు నష్ట పోయిన పత్తి, వేరుశనగ, టమాట పంటలకు ఎకరాకు రూ.30వేలు, ఉల్లి రైతులకు ఎకరాకు రూ.50వేలు పరిహారం అందించి ఆదుకోవాల న్నారు. ఈనెల 7వ తేదీన కోసిగి మండల వ్యవ సాయ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు వీరేష్, రాముడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బడిబాట బురదమయం!

- రౌడూరు జెడ్పీ హైస్కూల్‌కు రహదారి సమస్య
- వర్షం వస్తే బురదమయమవుతున్న రోడ్డు
- జారి కింద పడుతున్న విద్యార్థులు
- స్పందించని కూటమి ప్రభుత్వం, అధికారులు





బురద నీటిలో నడుచూకుంటు వస్తున్న విద్యార్థులు, బురదలో జారి కింద పడ్డ విద్యార్థిని



రౌడూరులోని జెడ్పీ పాఠశాల

కౌతాళం: మండల పరిధిలోని రౌడూరు గ్రామ జెడ్పీ పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు పాట్లు పడా ల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామ చివరిన పొలంలో ఉన్న ఈ పాఠశాలలో 210మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. రహదారి సమస్యతో వీరికి నిత్యం కష్టాలు తప్పడం లేదు. గత రెండు నెలల నుంచి వరుసగా వర్షాలు కురుస్తుండడంతో రోడ్డంతా గుంతలమయంగా, బురదమయంగా మారింది. ఈ రహదారిలో చాలా మంది విద్యా ర్థులు కింద పడి దెబ్బలు తగిలిన సంఘటన కూడా లేకపోలేదు. దసరా సెలవుల అనంతరం పాఠశాల పునఃప్రారంభం రోజు శుక్రవారం 6వ తరగతి విద్యార్థిని బురదలో జారి కింద పడి దుస్తులు బుర దమయంగా మారాయి. ఇంత జరుగుతున్నా కూటమి ప్రభుత్వం కానీ, అధికారులు కానీ స్పం దించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర కిలోమీటర్ దూరంలో ఉన్న పాఠశాలకు కనీసం గ్రావెల్ వేసినా సజావుగా వెళ్లవచ్చని విద్యార్థులు అభిప్రాయప డుతున్నారు. రోడ్డుకు గ్రావెల్ వేసయినా తమ బాధలు తీర్చాలని కోరుతున్నారు.

బురద నీటిలోనే ప్రయాణం



నిత్యం బురద నీటిలోనే ప్రయాణం చేయాల్సిన పరిస్థితి వస్తోంది. పాఠశా లలకు వెళ్లాలంటే ఈ దారి వెం టే వెళ్లాలి.. మరో దారి కూడా లేదు. వర్షాకాలం కావడంతో పాటు నల్లరేగడి భూమి కావడంతో వర్షం వచ్చిదంటే నరకం కనిపిస్తోంది. ఎక్కడ జారి కిందపడిపోతామోనని భయం వేస్తుంది. –మద్రిస్వామి,9వ తరగతి

మా బాధ ఆలకించండి



మా బాధల్ని ఆలకించండి వర్షం నిత్యం ఉండడంతో రోడ్డులో రెండు నుంచి మూడు అడుగుల గుంతలు పడి నడ వడానికి కూడా కష్టంగా ఉంది. విద్యార్థుల కోసం అధికారులు స్పందించి కనీసం రోడ్డుకు గ్రావెల్ వేసి తాత్కలిక మరమ్మతులు చేపడితే ఎంతో ఉపశమనం కలుగుతుంది. –అనిల్,10వ తరగతి

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక



సంజయ్‌లక్ష్మణ్ రాజ్

ఎమ్మిగనూరుటౌన్: ఇటీవల ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో కృష్ణాజిల్లా జట్టులో ఆడి ప్రతిభ చూపిన ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన సంజయ్‌లక్ష్మణ్ రాజ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 10వ తేదీ వరకు కాశ్మీర్‌లో జరిగే జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున ఆడనున్నట్లు విద్యార్థి తండ్రి, పీఈటీ నరసింహరాజు తెలిపారు.

మనోధైర్యంతో ఉండండి

కౌతాళం: దళితులపై జరిగిన దాడి, హత్యలకు పాల్ప డిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఏపీ మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్ అన్నారు. మండల పరి ధిలోని కామవరం గ్రామంలో మూడు సంవత్సరాల క్రితం జరిగిన దళితుల హత్యల ఘటనలో బాధిత కుటుంబాలను ఆదివారం పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ హత్యలకు పాల్పడిన వారు ఎంతటి వారైన సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తప్పు చేసిన వారిని కటకటాల వెనుక పంపిచేందుకు చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ వసంత, దళిత నాయకులు ఉన్నారు.

ఆదోని జిల్లా సాధనకు పోరాటం చేద్దాం



మాట్లాడుతున్న ఆదోని జిల్లా సాధన సమితి నాయకులు

ఆదోని రూరల్: ఆదోని జిల్లా సాధనకై పోరాటం చేద్దామని డీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధణాపురం ఉదయ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కార్యాల యంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు వీరేష్, బీసీ నాయకులు సాయి బాబా, రాజేశ్వరరావు, గంగపుత్ర సంఘం నాయ కులు ప్రకాష్ దీపక్, విద్యార్థి సంఘాల నాయకులు బాలు, బీడీఎస్‌ఎఫ్ నాయుకలు రమేష్ తదితరులు సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా అయితేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుం దన్నారు. ఈ ప్రాంతం ప్రజలు వంద కి.మీ. దూరం లో ఉన్న కర్నూలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆదోని జిల్లా సాధన కోసం పట్టుదలతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించాలి

అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వెంకటేశులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని గణే కల్ గ్రామంలో అధిక వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎప్పుడూ లేనివిధంగా ఈ సంవత్సరం అధికంగా వర్షాలు కురవడంతో పత్తి, వేరుశనగ లాంటి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులకు నష్టం తీసుకొచ్చా యన్నారు. రైతులను ఆదుకోవాలని కోరుతూ ఈనెల 6న తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నా కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.లిం గన్న, సీఐటీయూ మండల కార్యదర్శి బి.వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విరుపాక్షి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు



స్వల్ప గాయాలతో బయటపడ్డ బాలుడు శివ

మంత్రాలయం రూరల్ : మండల పరిధిలోని బూదూరు రోడ్డులోని సూగూరు క్రాస్ రోడ్డు వద్ద రెండు బైకులు ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సానికులు, పోలీ సులు తెలిపిన మేరకు వివరాలు .. ఆదివారం కోసిగి మండలం ఆగసనూరు గ్రామానికి చెందిన బోయ గురుస్వామి, ఎంకే శివరాయ, కురవ వీరేష్, వీరేష్ కుమారుడు శివ ఒకే బైక్‌పై వగరూరు దస్తగిరి స్వామి ఉరుసుకు వెళ్లారు. ఉత్సవం ముగించుకుని నలుగురు బైక్‌పై వారి స్వగ్రామానికి బయలుదేరారు. అదే సమయంలో కోసిగి గ్రామానికి చెందిన వడ్డే కృ ష్ణంరాజు బూదూరు గ్రామానికి బైక్‌పై బయలు దేరాడు. ఇరువురి బైకులు బూదూరు గ్రామ సమీపంలో సూగూరు క్రాస్ రోడ్డు వద్ద ఎదురె దురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బోయ గురుస్వామి, శివరాయ, వీరేష్‌కు తీవ్ర గాయా లయ్యాయి. వీరేష్ కుమారుడు శివ బైక్‌పై నుం చి ఎగిరి పత్తి పొలంలో పడిపోవడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మరోక బైక్‌పై ఉన్న కృష్ణంరాజుకు ఎడమకాలు విరిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చెరుకుని క్షతగా త్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఎస్‌ఐ శివాంజల్ తెలిపారు.

7న 'చలో విజయవాడ'

ఎమ్మిగనూరుటౌన్: అపరిష్కృతంగా ఉన్న ఉపా ధ్యాయ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరస నగా ఈనెల 7వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫ్యాప్టో నాయ కులు వీజీ వెంకటరాముడు, ఎల్లప్ప, గోట్ల చం ద్రశేఖర్, నరసింహులు తెలిపారు. ఆదివారం స్థానిక డీటీఎఫ్ కార్యాలయంలో చలో విజయ వాడ సన్నాహక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా పెండిం గ్‌లో వున్న ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసి పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. 12వ పీఆర్సీ కమిటీని ఏర్పా టుచేసి అది అమలయ్యే వరకు 30శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని కోరారు. విజయ వాడ ధర్నా చౌక్‌లో చేపట్టే ఆందోళన కార్య క్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలోతరలి రావాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా ఎస్ టీయూ కార్యాలయంలో చలో విజయవాడ కార్యక్రమ కరపత్రాలను ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బసవరాజు, ప్రస న్నరాజు, బాబయ్య, ఎల్లప్ప, చంద్రశేఖర్ తదిత రులు ఆవిష్కరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండండి



రాయలచెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామ శివార్లులో ఉన్న రాయల చెరువు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సూచించారు. వర్షాలకు రాయల చెరువు నిండుకుండలా మారింది. ఆదివారం ఆయన చెరువును పరిశీలించి మాట్లాడారు. చెరువు నిండుకుండలా ఉండడంతో గ్రామంలోని చిన్న పిల్ల లను చెరువు సమీపంలో రాకుండా ప్రజలు జాగ్రత్త పడాలన్నారు. తీవ్ర వర్షాలకు పంటను దెబ్బతిని భారీగా నష్టపోయారన్నారు. ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవా లన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో నేటికీ రైతులను యూరియా కొరత వెంటాడుతోందని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కార్య క్రమంలో వైఎస్సార్‌సీపీ రైతువిభాగం నియోజక వర్గ అధ్యక్షుడు యల్లప్ప, ఇంటలెక్చువల్ విభాగం మండల అధ్యక్షుడు బ్రహ్మయ్య, నాయకులు లింగ న్నగౌడ్, బొడ్డన్న, రాముడు, కడబూరి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం



మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని సత్కరిస్తున్న పార్టీ నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సెం ట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (సీఈసీ) మెంబర్‌గా నియామకమైన మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో బి.అగ్రహారం వైఎ స్సార్‌సీపీ నాయకులు నాగిరెడ్డి, ఎంపీటీసీ జైపాల్ రెడ్డి, రామలింగారెడ్డి, హనుమంతరెడ్డి, గోనెగండ్ల మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, డాక్టర్ శివరాముడు, రంగన్న నాయుడు, రఘు, ఖాజా పటేల్ తదితరులు శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

న్యాయం చేయండి

ఎమ్మిగనూరురూరల్: తన సీనియార్టీని కాదని ఐసీడీ ఎస్ అధికారులు సీనియార్టీ లేని వారికి అంగన్‌వాడీ పోస్టు ఇచ్చారని, తనకు న్యాయం చేయ్యాలని అంగన్ వాడీ ఆయా షేక్ ఫర్జానా కోరారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని కం దనాతి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం–3లో 14 సంవత్సరాలుగా ఆయాగా పనిచేస్తున్నానన్నారు. సెం టర్లో కార్యకర్త పోస్టు ఖాళీ కావడంతో అర్హత ఉన్న తాను దరఖాస్తు చేసుకున్నానని, ఇదే పోస్టుకు తన కన్నా తక్కువ సీనియార్టీ ఉన్న సెంటర్–1లో ఆయాగా పని చేస్తున్న ఆనందమ్మ కూడా దరఖాస్తు చేసుకు న్నారని చెప్పారు. అధికారులపై నమ్మకం లేక కోర్టును ఆశ్రయించామని, కోర్టు అర్హతలు ఉన్న తనకే పోస్టు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందన్నారు. అయితే ఐసీడీఎస్ అధికారులు కోర్టు తీర్పును ధిక్కరించి తనకన్నా తక్కువ సీనియార్టీ ఉన్న ఆనందమ్మ అనే మహిళకు అంగన్‌వాడీ వర్కర్‌గా ఆర్డర్ ఇచ్చారని వాపోయింది. తనకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని, జిల్లా కలెక్టర్ స్పందించి తనకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

ఆదోని అర్బన్: ఉన్నత చదువులు చదివేందుకు ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థులకు రోటరీ క్లబ్ సభ్యులు ఆదివారం ఆర్థిక సాయం చేశారు. స్థానిక చిన్మయ విద్యాలయంలో పేద విద్యార్థులకు నగ దును అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సైఫుల్లా, కార్యదర్శి మేఘనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. పట్టణానికి చెందిన నాగరాజు, రేణుకల సంతానమైన ఇందు అనే అమ్మాయి ఎం బీబీఎస్ సీటు సాధించడంతో అడ్మిషన్ ఫీజుల కోసం రూ.16,750, బీటెక్ చదివేందుకు రంగము ని, సంధ్యల కుమారుడు నవీన్‌కు రూ.16,750, పదో తరగతి చదువుతున్న ఆలియా అనే విద్యార్థి నికి రూ.12 వేలు నగదు అందజేయడం జరిగిందని తెలిపారు. రోటరీ క్లబ్ సామాజిక సేవలతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేం దుకు క్రీడలను, ప్రజలకు ఉచిత మెడికల్ క్యాంపు లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు శ్రీధ ర్‌రెడ్డి, విట్టా మురళి, రాయచోటి సుబ్బయ్య, సునీ ల్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, వినోద్‌జైన్, ప్రశాంత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతిని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న వాల్మీకి జయంతి కమిటీ సభ్యులు

ఎమ్మిగనూరురూరల్: ఈ నెల 7న వాల్మీకి మహర్షి జయంతి మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వాల్మీకి జయంతి పట్టణ కమిటీ నాయ కులు బీఎల్ నారాయణ, నామాల శ్రీరాములు, ఉరుకుందు పిలుపునిచ్చారు. ఆదివారం వాల్మీకి సర్కిల్‌లో వారు మాట్లాడుతూ ఈనెల 7న పోస్టాఫీస్ ఎదురుగా ఉన్న వాల్మీకి సంక్షేమ భవనం లో జయంతి వేడుకలు జరుగుతాయని చెప్పారు. ఉదయం 8 గంటలకు వాల్మీకి మహర్షి పూజ, 9 గం టలకు బైక్ ర్యాలీ, 12 గంటలకు బహిరంగ సభ, తరువాత అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇదే ఆహ్వానంగా భావించి వేడుకలకు నియోజకవర్గంలోని వాల్మీకి సోదరి, సోదరమ ణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో కమిటీ నాయకులు గోసి నాగరాజు, తిమ్మయ్య, ఈరన్న, రామాంజీ, నామాలమునీ, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు వరం ఎన్‌ఎంఎంఎస్

- నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తులు ఆహ్వానం
- ఈ నెల 15వ తేదీ వరకు అవకాశం
- ఏటా రూ.12వేల చొప్పున ఉపకార వేతనం

ఆదోని సెంట్రల్: ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావం తులైన విద్యార్థులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పథకాన్ని అమలు చేస్తోంది. కేంద్ర మానవ వనరుల శాఖ ప్రతి ఏటా నిర్వహించే జాతీయ ఉపకార వేతన పరీక్షకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 8వ తరగతి విద్యార్థులు అర్హత పరీక్ష రాసి ఎంపికైతే 9వ తరగతి నుంచి ఇంటర్మీడి యెట్ పూర్తి అయ్యే వరకు అంటే నాలుగేళ్ల పాటు ఏటా రూ. 12 వేలు చొప్పున ఉపకార వేతనం అం దిస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు.

ఇలా దరఖాస్తు చేసుకోవాలి..

ప్రభుత్వ, జిల్లా పరిషత్, పురపాలక, ఎయిడెడ్, ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసు కోవచ్చు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ప్రధానోపాధ్యా యుల ద్వారా www. bse. ap. gov. in ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. తల్లిదం డ్రుల వార్షికాదాయం రూ.3.50 లక్షలలోపు ఉండాలి. ఓసీ, బీసీ విద్యార్థులు పరీక్ష రుసుం రూ. 100, దివ్యాంగులు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 50 చెల్లిం చాల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలో విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు ఆధార్ కార్డులో ఉన్న ఉన్న విధంగానే నమోదు చేయాలి. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు డిసెంబర్ 7వ తేదీన రాత పరీక్ష నిర్వహించనున్నారు.

ఉపకార వేతనం ఇలా ..

ఈ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు నెలకు రూ.1000లు చొప్పున సంవత్సరానికి రూ. 12000లు అందిస్తారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు నాలుగేళ్ల పాటు ఉపకార వేతనం వారి ఖాతాలో జమ చేస్తారు. అయితే ఎంపికైన విద్యార్థులు 9వ తరగతిలో 55 శాతం మార్కులు, 10వ తరగతిలో 60 శాతం మార్కులు, ఇంటర్మీడియట్ మొదటి సంవ త్సరములో 55 శాతం మార్కులను సాధించాల్సి ఉం టుంది.

ఘనంగా వెంకటస్వామి జయంతి



నివాళులర్పిస్తున్న మాల మహానాడు నాయకులు

ఆదోని టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో కేంద్ర కార్మికశాఖ, మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంక టస్వామి 95వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మాల మహానాడు నాయకులు అశోకరత్నం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాల మహానాడు ఆదోని గౌరవాధ్యక్షులు కుంకనూరు వీరేష్ పాల్గొని నివాళులర్పించారు. వారు మాట్లా డుతూ గడ్డం వెంకటస్వామి ఏడుసార్లు ఎంపీగా, మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఎన్నో ఉన్నత పదవులు పొందారన్నారు. మాల మహానాడు అధ్యక్షుడు వై.పి. గంగాధర, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు మాల అశోక్‌కు మార్, సీనాస్వామి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై మురుగు నీరు



రహదారిపై ప్రవహిస్తున్న మురుగు నీరు



మురుగు నీటితో కోతకు గురవుతున్న రహదారి

ఆదోని సెంట్రల్: ఆదోని నుంచి ఆస్పరి వెళ్లే ప్రధాన రహదారిలో మురుగు నీరు రోడ్డుపైకి చేరుతు న్నాయి. శాంతి ఎస్టేట్ వద్ద నుంచి ఈ నీరు మండ గిరి పంచాయతీ కార్యాలయం వరకు ప్రవహిస్తు న్నాయి. దీంతో రహదారి ఒక పక్కన కోతకు గురవ డమే కాకుండా ఆస్పరి, పత్తికొండ తదితర ప్రాం తాలకు వెళ్లే వాహనదారులు, పాదచారులు ఇబ్బం దులకు గురవుతున్నారు. అస్తవ్యస్తంగా మారుతున్న ఈ రహదారిని అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినబడుతున్నాయి. ఇప్పటికైన అధికారులు స్పం దించి ప్రధాన రహదారిపైకి మురుగు నీరు రాకుం డా కాలువలను నిర్మించాలని ప్రజలు కోరుతు న్నారు.



చిలకలదోణలో వాన నీటిలో పత్తి పైరు



వానలకు ఆకు రాలిన పత్తి పైరు

ఆశలపై నీళ్లు



కంబలదిన్నెలో వానలకు వాడిన మిరప తోట

మంత్రాలయం : అతివృష్టి అన్నదాతను నిలువునా ముంచింది. ఆశలను మింగేసి కష్టజీవిని కష్టాల పాలు చేసింది. వరుసగా కురుస్తున్న వానలు పచ్చని పైర్లను కళావిహీనం చేసి రైతుల మోముల్లో సంతోషాన్ని తుడిచేశాయి. మంత్రాలయం నియోజకవర్గంలో ఖరీఫ్ సాగు విస్తీర్ణం 1,57,159 ఎకరాలు కాగా, అం దులో అత్యధికంగా పత్తి 1,22,150 ఎకరాల్లో, తర్వాత వరి 13,772 ఎకరాలు, మిరప 8,372 ఎకరాలు సాగు చేశారు. మిగతా పంటలు 12,865 ఎకరాల్లో పండిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వానలు ఎక్కువై పతి, మిరప, ఉల్లి రైతులు నష్టాలు మూటగట్టుకున్నారు. మిరప పైర్లు ఆదిలోనే వాడుముఖం పట్టాయి. చేతికొచ్చిన పత్తి రైతుకు వానలు పెద్ద చేటు తెచ్చిపెట్టాయి.



సూగూరులో ఎర్రబారిన బొప్పాయి తోట